# కె. చిరంజీవి గారి రేడియో నాటికలు - ఒక పరిశీలన

(A CRITICAL STUDY ON K. CHIRANJEEVI'S RADIO PLAYS)


పరిశోధన :

ఘనపురం దేవేందర్

పర్యవేక్షణ :

ఆచార్య బేతవోలు రామబ్రహ్మం


పొట్టి శ్రీరాములు

తెలుగు విశ్వవిద్యాలయానికి

ఎం.ఫిల్., పట్టం కోసం సమర్పించిన

లఘుసిద్ధాంత వ్యాసం


సాహిత్య పీఠం

రాజమండ్రి ప్రాంగణం

జనవరి 1997

# స్త్రీ వైవిధ్యం - సందేశాత్మకత

## వంశాంకురం:

దేశికాచార్యులు, పావని ఆదర్శ దంపతులు. దేశికాచార్యులు కవి. పావని ఉద్యోగస్తురాలు. వారికిద్దరు మగపిల్లలు. ధర్మారావు, సుందరి మరో జంట. సుందరికి సంతానయోగం లేదని మిసెస్ అండ్ మిస్టర్ డాక్టర్ జేమ్స్‌లు నిర్ధారిస్తారు. వంశోద్ధారకుని కొరకు తపించే ధర్మారావు డాక్టర్ల సలహా కోరతాడు. డాక్టర్ జేమ్స్ రెండవపెళ్ళి చేసుకోమని లేదా 'ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్'[1] అనే మార్గాలను సూచిస్తాడు. రెండోపెళ్ళికి ఇష్టపడని ధర్మారావు 'ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్'కు అంగీకరించి అందుకు పత్రికా ప్రకటన ఇవ్వవలసిందిగా కోరతాడు. "శారీరక సంబంధానికి తావులేని ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ వల్ల బిడ్డను కనిచ్చిన వారికి యాభైవేల రూపాయల బహుమతి

---

1. కృత్రిమ సంపర్కం : టెస్ట్‌ట్యూబ్ బేబి ద్వారా కాకుండా స్త్రీగర్భాశయంలోకి శారీరక సంబంధం లేకుండా వీర్యాన్నిపంపి గర్భాధారణం చేయడం.

ఇవ్వబడును" అనే ప్రకటన ఇస్తాడు.

ప్రతిరోజు క్రమం తప్పకుండా పేపరు చదివే అలవాటు వున్న దేశికాచార్యులు పేపర్ బాయ్ పట్ల సానుభూతితో వుంటాడు. పేపర్ బాయ్ కోరిక మేరకు అతని జీవనగాథకు అక్షరరూపం ఇస్తానంటాడు. డాక్టర్ జేమ్స్ ప్రకటన పేపర్‌లో చదివిన దేశికాచార్యులు పావనిని అందుకు ఒప్పుకోవలసిందిగా సూచిస్తాడు. తన ప్రకటనకు ఎంతో రెస్పాన్స్ వచ్చినా పావనినే అందుకు ఎన్నుకుంటాడు డాక్టర్ జేమ్స్.

డబ్బుకోసం కాకుండా ధర్మనిర్వహణకోసమే తాము ఈ పనికి అంగీకరించినట్లు దేశికాచార్యులు డాక్టర్‌కి వివరిస్తాడు. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్‌కు అంగీకరించిన వ్యక్తి, క్షేత్రార్థి ఇరువురు ఒకరికొకరు తెలియకుండా వుంచుతామన్న హామీతో డాక్టర్ జేమ్స్ ఒప్పందం కుదురుస్తాడు. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ద్వారా పావని గర్భం దాలుస్తుంది. హెల్త్ చెకింగ్‌కై ఆసుపత్రికి వచ్చిన పావనికి ధర్మారావు తటస్థపడతాడు.

వారి పూర్వ పరిచయం పావనికి మదిలో మెదులుతుంది.

ధర్మారావు, పావని ప్రేమికులు. అయితే పావని పూర్వీకులలో 'హై ఫెర్టిలిటీ'[1] లేని కారణంగా వారి ప్రేమ పెళ్ళి వరకు చేరకుండా పోతుంది. ధర్మారావు, పావని ఆసుపత్రిలో ఒకర్నొకరు పలకరించుకోవడం చూసి డాక్టర్ మిసెస్ జెమ్స్ వారిమధ్య రహస్యాన్ని నోరుజారుతుంది. గతంలో తనను మోసం చేసిన వ్యక్తికి సంతానాన్ని తను సంతానాన్ని అందించడం జీర్ణించుకోలేక పోతుంది. అబార్షన్‌కు కూడా సిద్ధపడుతుంది. ధర్మారావు క్షమాపణ కోరినా తిరస్కరిస్తుంది. దేశికాచార్యులు, డాక్టర్లు నచ్చచెప్పడం వల్ల ధర్మ నిర్వాహణకు కట్టుబడుతుంది.

నెలలు నిండిన పావనికి ఇద్దరు ఆడపిల్లలకు (కవలలు) జన్మనిచ్చి చనిపోతుంది. అప్పుడు అక్కడికి వచ్చిన సుందరి తండ్రి కొండలరావు ఆడపిల్లల్ని

---

1. వంశంలో ఎక్కువ సంతానం కల్గివుండడం.

వద్దంటాడు. తనకూతురు గర్భవతి అవుతుందని పెద్ద డాక్టర్లు చెప్పారని వాదిస్తాడు. ధర్మారావు దగ్గర తోటమాలగా పని చేస్తున్న రామయ్య అక్కడికి వచ్చి పరిస్థితులను గమనించి ధర్మారావుతో "అసలు ఏమీ పండదు అనుకున్న మీ భూమిలో పనస పండించాను. పిల్లలు లేని నేను 'మారుమనువు కూతుర్ని'[1] సొంత కూతురుకన్నా ఎక్కువగా ప్రేమతో పెంచి మీ దయవల్ల పెళ్ళి చేసాను. ఇప్పుడు అప్పగింతలు. నేను వెళ్తాను". అంటూ వెళ్ళి పోతాడు.

ఈ నాటకం ద్వారా శ్రోతలకు అందించే సందేశం

ఈ నాటకానికి వున్న ముగింపే. ఈ నాటకం చివర్లో "దేశికాచార్యులు రామయ్యను నమస్కరించి ఎవరికో పుట్టిన మారు మనువు కూతుర్ని విశాల హృదయంతో చేరదీసిన అతని ఔన్నత్యానికి జోహార్లర్పిస్తాడు. క్షేత్రము, బీజము కన్న 'స్థితి' ప్రధానమని రామయ్యను చూసి నేర్చుకోవాలంటాడు. పావని మరణానికి దుఃఖిస్తాడు.

---

1. రెండవ భార్యకు ఆమె మొదటి భర్త ద్వారా కలిగిన కూతురు.

ఎప్పుడూ తన కథ వ్రాయమని అడుగుతూ వుండే పేపర్ బాయ్ "సార్! బిడ్డల్ని ఇప్పుడివ్వరట వెళ్ళాం" అంటాడు. "నా పావని చితి మంటల దగ్గరే తల్లిదండ్రి తెలియని నీకథకు నాంది పలుకుతాను" అంటాడు దేశికాచార్యులు.

ఈ నాటకంలో మనిషి వైజ్ఞానిక అభివృద్ధికి తార్కాణంగా టెస్ట్‌ట్యూబ్ బేబి, ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన లను రచయిత పరిచయం చేస్తూ, సంతానం కలగడానికి ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్స్‌ను పరిశీలించే మూఢ విశ్వాసాల్ని తుంచడానికి ప్రయత్నం చేసాడు. పుట్టబోయే శిశువు ఆడనో, మగనో అవడానికి పురుషుడే కారణమని స్త్రీలలో 'x x' క్రోమోజోములు, పురుషులలో 'x y' క్రోమోజోములుంటాయని, 'x' కు 'x' కలిస్తే ఆడ, 'x' కు 'y' కలిస్తే మగ శిశువులు జన్మిస్తారని తెలుపుతూ రచయిత ఆడపిల్లల్ని కనే తల్లులను బాధించే ఈ సమాజం యొక్క కళ్ళు తెరిపించేందుకు ప్రయత్నించాడు. 'ప్రేమ' అనేది కడుపులో వుండదని, హృదయంలో వుంటుందని సందేశమిచ్చాడు.